క్లుప్తంగా

భవానీ మాత ఆలయంలో వార్షికోత్సవాలు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామంలో దుర్గా భవానీ ఆలయంలో శనివారం నుంచి మూడు రోజులపాటు 22వ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మాధికారి బ్రహ్మశ్రీ కమలం పేట రాధాకృష్ణమూర్తి శర్మ తెలిపారు. ఈ నెల 11న ఉదయం గణపతి పూజతో మొదలై, పుణ్యాహవచనం, సర్వతోభద్ర మండలారాధన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, గణపతి హోమం, రుద్ర హోమం, చండీ హోమం, సామూహిక కుంకుమార్చనలు, పుష్పార్చనలు, పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, లక్ష దీపోత్సవ అలంకరణ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



వంటలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ తదితరులు

ఝరాసంగం(జహీరాబాద్): విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ వేడుకను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జీర్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. సుమారు 100రకాల వంటకాలను విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. ఎంపీడీవో సుజాత ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, భాగయ్య, జగదీష్, రజిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతిలో అగ్రస్థానం

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్

జహీరాబాద్ టౌన్: అవినీతిలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ ఆరోపించారు. బూచినెల్లికి చెందిన విష్ణు వివాహానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతికి ఆస్కారం ఉన్న ప్రాంతాలకు బడ్జెట్‌లో అధిక నిధులను కేటాయించారన్నారు. సీఎం కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుని ఆస్తులను పెంచుకున్నారన్నారు. హుగ్గెల్లి చౌరస్తాలో బీజేపీ నాయకులు జగన్నాథ్, సుధీర్ కుమార్, మల్లికార్జున్ పాటిల్, శ్రీనివాస్‌గౌడ్, పూల సంతోష్, రాంచందర్, తదితరులు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని తపస్ నాయకులు వివేక్‌ను కోరారు. తపస్ నాయకులు బస్వరాజ్, అడివప్ప తదితరులు ఆయనను కలిసి వినతి పత్రం అందచేశారు.

రోడ్లపై ఇష్టానుసారంగా దుకాణాలు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణంలో ఇష్టానుసారంగా రోడ్ల పక్కన దుకాణాలు వెలుస్తున్నాయి. పట్టణంలోని రహదారిపై కరుణ హైస్కూల్ ఎదురుగా పెట్రోల్ పంపు పక్కనే షటర్లను వేశారని కాలనీవాసులు పేర్కొంటున్నారు. దుకాణాన్ని ఏర్పాటు చేయొద్దని చెప్పినప్పటికీ పట్టించుకోకుండా వేశారని కాలనీవాసులు పేర్కొన్నారు. వెంటనే షటర్‌ను తొలిగించాలని లేదంటే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని వారన్నారు.

మురుగు కాల్వల పరిశీలన

నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో పలు గల్లీల్లో సీసీ రోడ్లు లేకపోగా దశాబ్దాల కిందట నిర్మించిన మురుగు కాల్వలు పూడుకుపోయి శిథిలావస్థకు చేరాయి. కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నామని మున్సిపల్ అధికారులు, చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, శానిటరీ అధికారి శ్రీనివాస్ వార్డులో పర్యటించారు. కాలనీలో మట్టి రహదారులు, శిథిలమైన మురుగుకాల్వలను పరిశీలించారు. కాలనీవాసులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

గెలుపోటములు సహజం

ఝరాసంగం(జహీరాబాద్): క్రీడల్లో గెలుపోటములు సహజమేనని జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశ్ పేర్కొన్నారు. చిలపల్లి తండాలో జై సేవాలాల్ టెన్నీస్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. బీఆర్‌ఎస్ యువ నాయకుడు హఫీజ్, అధికారులతో కలిసి విజేత జట్టుకు ట్రోఫీ, రూ.50 వేలు, రన్నర్ జట్టుకు ట్రోఫీ, రూ.25వేలు అందించారు. ఎస్‌ఐలు రాజేందర్ రెడ్డి, వినయ్ కుమార్, నాయకులు సంజీవ్ రెడ్డి, బసిరెడ్డి, శంకర్, ప్రేమ్ సింగ్, చంద్రశేఖర్, నిర్వాహకులు జగదీష్, రాహుల్, అరవింద్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

హత్నూర(సంగారెడ్డి): ఆటో, బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ శివారు నర్సాపూర్- సంగారెడ్డి ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం...మండలపరిధిలోని కొన్యాల గ్రామానికి చెందిన పలువురు కార్మికులు ఆటోలో బోర్పట్ల శివారులో గల ఓ పరిశ్రమలోకి విధులకు వెళుతుండగా, ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో కొన్యాల గ్రామానికి చెందిన పండగ నరసింహులు(45) మృతిచెందగా ఆటో డ్రైవర్ కాలు విరిగింది. పలువురికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు.

బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన వీరభద్రుడు

- రేపటి నుంచి ప్రారంభం
- తొమ్మిది రోజుల పాటు నిర్వహణ
- ముస్తాబైన ఆలయం



భద్రకాళీ అమ్మవారు



వీరభద్ర దేవాలయం

జిన్నారం(పటాన్‌చెరు): భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవాలయానికి వెయ్యేళ్ల చరిత్ర ఉంది. శైవ క్షేత్రాల్లో వీరభద్రస్వామి దేవాలయం ప్రాచుర్యం పొందింది. ప్రతి ఏటా స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గుమ్మడిదల మండలంలోని వీరన్నగూడెం (బొంతపల్లి)లో భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఉంది. ఈ నెల 12 నుంచి 20వ వరకూ స్వామివారి ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఇందుకు గాను దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయాన్ని రంగు, రంగులతో ముస్తాబు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు. 9రోజుల పాటు నిర్వహించే ఈబ్రహ్మోత్సవాలకు జిన్నారం, గుమ్మడిదల మండలాలతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాలనుంచి అధిక సంఖ్యలో పాల్గొంటారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా భక్తులు హాజరవుతారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపడుతున్నారు.

కార్యక్రమాల వివరాలు

ఈ నెల 12న స్వామివారి ఉత్సవాలను ప్రారంభిస్తారు. సాయంత్రం నందీశ్వర వాహన సేవా ఉంటుంది. 13న అశ్వవాహన సేవ, 14న హంసవాహన సేవ, 15న బృంగీశ్వర వాహన సేవ, 16న అగ్నిగుండాలు, పొన్నవాహన సేవ, 17న స్వామివారి కల్యాణం, పల్లకివాహన సేవ, 18న స్వామివారి రథోత్సవం నిర్వహిస్తారు. 19న దోపుసేవ, మిరిమిడి, పూర్ణాహుతి, నాకబలి నిర్వహిస్తారు. 20న స్వామివారి ఏకాంత సేవ, పవళింపు సేవ, డోలోత్సవం ఉంటుంది. ప్రతీ రోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు అన్నదానం నిర్వహిస్తారు.

కొత్త అందాలను సంతరించుకున్న దేవాలయం

భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయం కొత్త అందాలను సంతరించుకుంది. దేవాలయానికి నాలుగు దిక్కుల గాలిగోపురాలను నిర్మించారు. దేవాలయ ప్రాంగణంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. ఇక్కడ కొలను ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అన్నదాన సత్రం చేపట్టారు. హోమం చేసేందుకు ప్రత్యేక నిర్మాణాలను చేయించారు. సుమారు రూ. 10 కోట్లతో దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. సమీపంలోని పరిశ్రమలు, దాతలు అందించిన విరాళాలతో కూడా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



ఈ నెల 12 నుంచి ప్రారంభంకానున్న బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని, వారికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నాం.

శశిధర్, ఈఓ, వీరభద్రస్వామి దేవాలయం

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

జహీరాబాద్ టౌన్: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు రుణం అవసరం ఉంటే ఎలాంటి ఇబ్బంది లేకుండా మంజూరు చేస్తానన్నారు. అనంతరం ఏటీఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ట్రెజరీ కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలని, ఇప్పటికే కొంత మంది ఇచ్చారని, మిగిలిన వారు నెలాఖరులోపు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్ధన్, కార్యదర్శి రాజేందర్‌రావు, నాయకులు రమేశ్, మహిపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, అజీం, విజయలక్ష్మి, దుర్గయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలి

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అయ్యేలా చూడాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యురాలు స్వేతప్రియ అన్నారు. ఆశ డే సందర్భంగా శుక్రవారం న్యాల్‌కల్‌లోని పీహెచ్‌సీ ఆవరణలో ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవాల కోసం గర్భిణీలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుఖ ప్రసవంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్లు, సిబ్బంది మార్తా, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యురాలు

ఎస్‌బీఐ ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన

పటాన్‌చెరు టౌన్: కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు సాయం చేసేందుకు సామాన్యుల సొమ్మును వినియోగిస్తోందని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డి ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహరెడ్డి మాట్లాడుతూ... టీపీసీసీ ఆదేశాల మేరకు అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అదాని కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిషన్, గోపాల్, రాజు, సంజీవ్, రతన్, మల్లయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట నిరసన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షిప్త వార్తలు

◆ **వరిపంట సాగుపై అవగాహన**

కంది(రంగారెడ్డి:) వ్యవసాయసాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ)ఆధ్వర్యంలో శుక్రవారం కంది మండలం మామిడిపల్లిలో వరిపంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరిలో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ చర్యల గురించి డాట్ సెంటర్ సైంటిస్ట్ సరిత, ఏడీఏ మనోహర్ రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణగౌడ్, సర్పంచ్ రాములు, ఆత్మడైరెక్టర్ పాషా, మండల వ్యవసాయ అధికారి చైతన్య, ఏఈఓ మహేందర్, ఆత్మఏటీఎం ఆంజనేయులు, సౌజన్య, రైతులు పాండు, చారి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **కంటివెలుగు శిబిరం ప్రారంభం**

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కంటి వెలుగును వార్డు కౌన్సిలర్ నర్సింహులు శుక్రవారం ప్రారంభించారు. అవసరమైన వారికి కళ్లద్దాలను అందజేశారు.

జిన్నారం(పటాన్‌చెరు): కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్ సూచించారు. సోలక్‌పల్లి గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు పథకాన్ని ఎంపీపీ రవీందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగులో ప్రభుత్వం అందిస్తున్న కళ్లద్దాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, ఉపసర్పంచ్ వనజ, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

రాయికోడ్(అందోల్): జంమ్గి గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాంత్ ప్రారంభించారు. రూ.20 లక్షల నిధులతో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, విఠల్, నర్సింలు, అజిమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.


◆ **నేటి నుంచి సీతారామ చంద్ర, ఆంజనేయ స్వామి జాతర**

కొండాపూర్(సంగారెడ్డి): మన్‌సాన్‌పల్లిలో శనివారం నుంచి సీతారామ చంద్ర లక్ష్మణ ఆంజనేయ స్వామి జాతర ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు వాస్తు పర్యగ్నీకరణ, వాస్తు హోమం సాయంత్రం 5 గంటలకు విష్వక్సేన పూజ, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, చతుస్నానర్చనలు, జలాధివాసం, ఆదివాస హోమములు, తీర్థ గోష్టి ఉంటాయని పేర్కొన్నారు.

◆ **జాతరకు ఆహ్వానం**

మునిపల్లి(అందోల్): పెద్దలోడి గ్రామంలో ఈ నెల 26న నిర్వహిస్తున్న బీరప్ప కల్యాణానికి హాజరు కావాలని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహాకు పెద్దలోడి గొల్ల కుర్మ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉపసర్పంచ్ జగదీశ్వర్, జనార్ధన్, పాల్గొన్నారు.

◆ **పాపం వృద్ధురాలు**



నారాయణఖేడ్: దాదాపు 90ఏళ్ళ వయస్సు ఉన్న వృద్ధురాలు నారాయణఖేడ్ పట్టణంలోని బసవేశ్వర చౌక్ వద్ద మూడు రోజులుగా అక్కడే పడుకొని ఉంది. ఆమెను స్థానికులు మాట్లాడి వివరాలు తెలుసుకునేందుకు యత్నించారు. తనకు ఎవ్వరూ లేరని, ఎక్కడినుంచి వచ్చిందో ఆమె ఊరి వివరాలు తెలపడం లేదని స్థానికులు చెబుతున్నారు. తనతో తెచ్చుకున్న మూట, కర్రతో పడుకొని ఉంది. రోడ్డు పక్కనే పడుకొని ఉండడంతో పలువురిని ఈ సంఘటన కలచివేసింది.

దివ్యాంగ ఉపాధ్యాయుడికి సన్మానం



సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

జోగిపేట(అందోల్): ఈ నెల 19న హైదరాబాదులోని కొంపల్లి ఏరియాలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320డి కన్వెన్షన్ సందర్భంగా దివ్యాంగుల దీవెనలో భాగంగా ఉపాధ్యాయుడు వెంకటేశంను శుక్రవారం సన్మానించారు. డయాబెటిస్ జిల్లా సెక్రెటరీ డాక్టర్ కె. అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బృందావన్ కాలనీ అధ్యక్షుడు అల్లే శ్రీకాంత్, సభ్యులు గడ్డమీది సంతోష్, కాలనీ సభ్యులు రవీందర్, రాజేందర్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీలో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మల్‌శెట్టి యాదవ్

కంగ్టి(నారాయణఖేడ్): సుక్కల్‌తీర్థ్ గ్రామంలో శుక్రవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీలో భారీగా కార్యకర్తలు తమ పార్టీలో చేరినట్టు జిల్లా పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీ ఇన్‌చార్జి బాపు మల్‌శెట్టి తెలిపారు. బీఎస్‌ఆర్ కార్యకర్తలకు వైఎస్సార్‌టీపీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించినట్టు ఆయన తెలిపారు.

17న మునిపల్లి సర్వసభ్య సమావేశం

మునిపల్లి(అందోల్): ఈ నెల 17న ఉదయం 11.30 గంటలకు మునిపల్లి సర్వసభ్య సమావేశం ఎంపీపీ శైలజా శివశంకర్, జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ ఆధ్వర్యంలో ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహిస్తారని ఎంపీడీఓ అంజలిదేవి శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు ఎజెండా కాఫీలతో హాజరు కావాలన్నారు.

'దాహార్తి' తీర్చేందుకే చలివేంద్రాలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బాటసారుల దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీ కమాన్ వద్ద తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలం సమీపించడంతో ప్రతి ఒక్కరూ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధాన కూడళ్లో, బస్టాండ్, జనసంచారం ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, శ్రీశైలం యాదవ్, నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, గోపాల్ యాదవ్, వడ్డే నర్సింలు పాల్గొన్నారు.

సావిత్రీ బాయికి ఘన నివాళి



హత్నూర(సంగారెడ్డి): సావిత్రీ బాయి పూలేకు నివాళి అర్పిస్తున్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): సావిత్రి బాయి స్ఫూర్తితో విద్యార్థులు హక్కుల సాధనకు ఉద్యమ బాట పట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, (కేవీపీఎస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. సంగారెడ్డిలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, సహాయ కార్యదర్శి ప్రవీణ్, శివకుమార్ కళాశాల కమిటీ ఎస్ఎఫ్ఐ నాయకులు నర్సింలు, కార్తీక్, సందీప్, నందీశ్వర్, వీరేశ్, అనిల్, ప్రభాకర్, మహేశ్, రామకష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్(సంగారెడ్డి): నివాళులు అర్పిస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ఓ విద్యాసంస్థలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రమేశ్ మాట్లాడారు. విష్ణువర్ధన్, మల్లేశ్, రాజేశ్వరి, సుమ, సాహితి, సామియాలు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: జూకల్ శివారులోని జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ లక్ష్మిగౌడ్, మంగమ్మ, శ్రీలక్ష్మి, ఉషాబాయి, విజయలక్ష్మి, ఝాన్సీరాణి, బాలమణి, గోవింద్‌రావు, విజయ్‌కుమార్, సుల్తాన్, శ్రీనివాస్, నగేష గుండురావు, రాములు, అంజయ్య, గోవింద్, రాములునాయక్, రవి, సంజీవ్, రామారావు పాల్గొన్నారు.



నారాయణఖేడ్: నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

కేవీపీఎస్ ఆధ్వర్యంలో

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు, శంకర్, ప్రశాంతి, సావిత్రమ్మ, సంజీవులు, రాజ్, సుధాకర్, పండరి పాల్గొన్నారు.

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలోని గుండ్లమాచ్నూర్ గ్రామంలో ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆల్ ఇండియా సమత సైనికుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయమోళ్ల నర్సింగ్ రాజ్, గ్రామ ఉపాధ్యక్షుడు ఎస్. కృష్ణా దానోళ్ల శివయ్య సాయి నరేష్, ఎస్. దేవమ్మ, నిర్మల, శోభ, ప్రవళిక, చంద్రకళ, పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): జోగిపేటలో బహుజన నాయకులు ఆమె చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మెన్ డీబి నాగభూషణం మాట్లాడారు. పొట్టిగల్ల మోహన్, అయ్యప్ప సునీల్, అకుల యాదగిరి, పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



జీహెచ్‌ఎంసీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రతీ మహిళ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేశ్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా రామచంద్రాపురం పట్టణంలో జీహెచ్‌ఎంసీ, డ్వాక్రా మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చిరుధాన్యాలతో మహిళలకు వివిధ రకాల వంటకాల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. కృష్ణారెడ్డి పరిశీలించారు. రుచికరమైన వంటకాలనుతయారు చేసిన వీరమణి, జానీ, కల్పన, పద్మ, సువర్ణ, షాకతార, కిరణ్మయి, అన్నపూర్ణలను విజేతలుగా ప్రకటించారు.



సదాశివపేట(సంగారెడ్డి): వంటకాలను పరిశీలిస్తున్న కమిషనర్ ఎస్. కృష్ణారెడ్డి

పుల్‌కల్(అందోల్): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పుల్‌కల్ ఎంపీపీ చైతన్య విజయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. ఎంపీపీ సమావేశమందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యాక్రమంలో మండల ప్రత్యేకాధికారి వామన్ రావు, ఎంపీడీఓ మధులత, ఎంపీఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



హత్నూర (సంగారెడ్డి): స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

హత్నూర (సంగారెడ్డి): హత్నూర మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారని ప్రిన్సిపల్ నర్సింలు తెలిపారు. కలెక్టర్‌గా ఆశ ఫాతిమా, డీఈఓ నేహా, ఎంఈఓ వర్షిని, ఎంపీడీవో మల్లిక అంజుము, హెచ్‌ఎం చంద్ర, ఉపాధ్యాయులుగా హారిక, సిద్ధార్థ, సంధ్య, ప్రియా, ఫర్హా, నందిని, సాలేఖ్య, సాయి, గణేశ్, దినేష్, పూజ, దివ్య తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రఫీ ఉద్దీన్ పాల్గొన్నారు.



కోహీర్(జహీరాబాద్): బిలాల్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

న్యాల్‌కల్(జహీరాబాద్): డప్పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా భాగ్యశ్రీ, ఎంఈఓగా జ్ఞానేశ్వర్, హెచ్‌ఎంగా ఈశ్వర్ వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్‌ఎం యోహన్, ఉపాధ్యాయులు బాబర్ బహుమతులు ప్రదానం చేశారు.

కోహీర్(జహీరాబాద్): బిలాల్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ముగింపు సమావేశంలో ఎంఈఓ శంకర్ పాల్గొని మాట్లాడారు. 10 తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలని ఆశాభావం వ్యక్తం చేవారు.